కథానిక

"ఇదినిజం"

శ్రీ పువ్వల మధుసూదనరావు

భోగలాలస ప్రియులకు భాగ్య భోగాలలో పూగులాడటమే కాని కార్మికుల కడగండ్లు అర్థంకావు. నిశం విప్పి చెప్పాలని చేతులు కట్టుకుని నిలబడ్డా నిర్మలంగా, వినడానికి, వారికి తీరికుండదు - అని అతి నిరుత్సాహంగానూ చాలా నీరసంగానూ, ఆవేదనతో కూడిన హృదయంతో తడియారిన గొంతుకతోనూ, హీనస్వరంతో మాట్లాడాడు నా మిత్రుడు మాధవ్. ఏమిటో ఆ ఆవేదన అని అడిగాను మారు సమాధానమివ్వకుండా మళ్లా యిప్పుడే వస్తానని త్వరత్వరగా సాగిపోయాడు. మాధవ్ అంటే ఎవరో కాదు నా బాల్య మిత్రుడు. చిన్నతనం నుండీ మేం మిరుపురం ఒకే స్కూలులో చదువుకున్నాం ఒక్కచోటనే పెరిగాం. ఇప్పుడు పనిచేస్తున్నది కూడా ఒక్కచోటనే. ఆరోజు సంవత్సరాది పండుగ క్రితం రోజు యిద్దరంటలసి మాట్లాడుకున్న మాటలిని రేపు మా తన సంవత్సరాది గనుక పావురాయిదగ్గిర రావలసిన బట్వాడా తీసుకొని పిల్లలకూ, మాకూ మా తినవస్త్రాలు కుట్టించుకోవాలని, ఆ రోజు ఎంత ఆనందం అవుతే, సంవత్సరాంతం వరకూ అంత వుత్సాహమేనని విసేజనవాక్కు యుక్తుల్ని ప్రోత్సాహపరిచింది నేను అత్తవారింటికి కొత్త అల్లుణ్ని కావడంతో మా బావమరిది భోగిపండుగనాడే వచ్చి నన్నూ మా ఆవిడను రమ్మని బలవంతం చేశాడు కాని నాకు పెలవు పండుగ కాబటే నిర్ణయమైంది. అందువల్ల మా ఆవిణ్ణిమాత్రం పుట్టినింటికి పంపాను. నేనుమాత్రం పండుగ కాడు ప్రయాణ సన్నాహంలో వున్నాను. ఇంతలోనే మాధవ్ వచ్చి నిరుత్సాహంగా మాట్లాడటంతో ఏమీ తోచక అలా నిలబడిపోయాను. కొద్దిక్షణాల అనంతరం మా మాధవ్ ఇంటికి వెళ్ళాను విషయ మేమిటో తెలుసుకుందామని. వాడి భార్య నన్ను చూడగానే యిదేమిటన్నాయ్ పండుగంతా యిక్కడే వెళ్ళమాకు స్తున్నావ్ యింకెప్పుడూ వెళ్లేదంది. వెళ్లే ప్రయత్నంలోనే వున్నాగాని, మాధవ్ ఏడీఅని అడిగాను "ఎక్కడి కెళ్ళారో డబ్బులకోసం తిరుగుతున్నారులా వుంది పండగ ఖర్చులకు అంటూ తనపనిలో నిమగ్నమయింది బట్వాడా లేలేదు కాబోలనుకుని, నిన్న పావురాయి ఏమీ యివ్వలేదా అనిఅడిగాను యివ్వలేదట రెండురూపాయలు మాత్రం తెచ్చారాయ. యిచ్చారని వాటితోబియ్యం, పులుసు, దుంపకూరలు తెచ్చారు పూర్లాలంటే ఆయన కిష్టం ఓ అర్ధసేరు కనగపప్పు తెచ్చాను. అందులోకి బెల్లం, నూనె లేవటానికిడబ్బులు కావాలిగా ఆ షావుకారి దగ్గరకే వెళ్ళుంటారు. ఈపాటికి వస్తూంటాలి కూర్చో అన్నయ్యా కనగపప్పు కూడా వుడికించాను. వాళ్ళ రావడమే తరువాయి క్షణంలో వండేస్తాను. యిప్పటికే చాలా ప్రొద్దెక్కింది. ఈపూట యిక్కడేభోంచేసి వెళ్దువుగాని" అని ఎంతో ఆప్యాయంగా చెప్పింది వాస్తవం అర్థం కాని ఆవిడ అమాయకపు మాటలు నాకు చాలా బాధ కలిగించాయి స్నేహసంబంధాలతో ఒకరింట్లో ఒకరం భోంచేసే అలవాటుకూడా వుంది. వుండికూడా నా మనసంగీకరించడంలేదు. కారణం మీకర్థమయ్యే వుంటుంది ధర్మగారేదో తెస్తారనుకుని బంధువుల్యాదకోసం ప్రాకులాడపోతోంది మాధవ్ వుత్తచేతుల్తో తిరిగివస్తే ఆమె మానసికంగా ఎంత బాధపడుతుందో నాకు కండ్లకు కట్టినట్టయింది. వాస్తవం అర్థమైందైగా సంవత్సరాదిపండుగ ఆనాడు అప్పుగా కాదుగదా, అప్పున్నవాడు కూడా మన ఆంధ్రదేశంలో యిచ్చే సాంప్రదాయంలేదు నేనాపూట అక్కడున్నట్లయితే ఆ దంపతులను బాధ పెట్టిన వాణ్ణవుతాను. కనక నేను వెంటనే అక్కడనుండి వెళ్ళిపోవాలి. పోదామని నిశ్చయానికి రాగానే మాధవ్ తిరిగి యింటికి వచ్చింతర్వాత వాళ్ళు అనుభవించే ఆవేదనేమిటో అర్థమయింది మనసు నీరైపోయింది ఇంతలో యింట్లో నుండి మా డేండ్లు నిండనిపిల్ల, మాధవ్ మొదటి సంతానం, చిన్నిచిన్ని అడుగులు వేసుకుంటూ పరుగు లెత్తివచ్చి "మామయ్యా మామయ్యా మానాన్నే నాకు కొత్తబొట్టా పరికేసి తెస్తాను నే తొడుకుంటాను"అని ముద్దుటగొలిపే ముద్దుపల్కులు చిలికించింది. ఆ అమాయక లేతహృదయం ఇంకో క్షణంలో యిరుగుపొరుగు పిల్లల ఆడంబరాలు, ఆలంకరణలు చూచి యెండ ఆకేసపడుతుంటారో, ప్రపంచమెరుగని ఎన్నిపాప భాధ్యత లెరిగిన ఆ నలిదిండ్రుల నెంత వేధిస్తోందో భూమిపాలు కలిగాను. వుత్తరక్షణంలో మా మాధవ్ కన్నులపండువుగా చూచుకొంటున్న తన చిన్నారి పాపను పనినుండి వైటకురాగానే పరుగెత్తుకుంటూవచ్చి లాలించే తన ముద్దులబిడ్డను తనూ చేతగానితనం కారణంగా, తన శ్రమకు విలువలేని కారణంగా, తన అశక్తత కారణం గానూ ఆ చిలుకపలుకుల మొలకను పోగించబోతున్నాడా అనే భావం కలిగింది. నా బాల్యమిత్రుడు కన్నబిడ్డ కోర్కె తీర్చలేక ఆ పసిపాపను ఓదార్చటంకోసం దొంగమాటలతో బుజ్జగించి పిల్లలదొంగగా తయారు కాబోతున్నాడని నా హృదయం తరుక్కుపోయింది వెంటనే జేబులో గ్రామప్రయాణానికని దాచుకున్న రెండురూపాయల కాగితంపై చేయి వేశాను ఈ రెండు రూపాయలు ఆ పాపచేతిలో వుంచి మనసులో లిగిన భారాన్ని ఆ పాప నా పైపు మరిపించిన ముద్దురుణాన్ని తీర్చుకుందామనిపించింది వెంటనే ప్రయాణం మాట గుర్తుకొచ్చి ఆ రెండు రూపాయలూ తాయలూ తాయలూ చేసుకోలేక పోయాను. నా మనసులో ఏదో తళుక్కున బయల్దేరింది రెండురూపాయలు ఇచ్చివేస్తే అత్తవారింటికి వెళ్లి దెలాని. ఏదో తంటాలుపడదాంలేఅని ఓ అభిప్రాయాని కొచ్చాను అవి యివ్వటంతాలంగా ఇంకోభారాన్ని కూడా నా మిత్రుడి మీనుండి తొలగించినవాడినౌతానని నాలోనేను పూహించి ఆ అల్లచేతిలో రెండురూపాయిల నోటువుంచి మాధవ్ భార్య ఎంత బ్రతిమలాడినా వుండకుండా ఆ గడపదాటి వెళ్ళిపోయాను ఇల్లాంటి సంఘటనలు ఎదుర్కొనవలసివచ్చినప్పుడే పూర్వుల అనుభవాలు అందరికీ ఆచరణయోగ్యం కాదేమోననిపిస్తుంది ఈ మాటలో వింతమాత్రమేముంది. పండుగలు కేవలం లేనివాళ్ళకేగాని, వున్నవాళ్ళకు కాదంటూ వాదించేవారున్నారు నా అనుభవం ద్వారా పండుగల ఆర్భాటాలు, మా బోటి అంటే మా మాధవ్‌లాంటి వాళ్ళను వేధించి సాధించడానికే వస్తుంటయ్యేమోననుకున్నా. ఈ సంవత్సరాది పండుగ ద్వారా నా అనుభవమిది నా మిత్రుని కుటుంబానికి కలుగబోయే సంవత్సరాది పండుగ ప్రభావం నా హృదయాన్ని కదిలించి నా జేబులు బాగా చేయించింది ఎలాగైతేనేం, ఆ పూటకు పండుగ నెలాగోలా పొరదోల గలుగుతాగదా అనే సంతృప్తి నా హృదయభారాన్ని కొంతవరకూ తగ్గించింది కాని, ఇహ నా ప్రయాణాన్నిగురించి యోచించాలి నాకుమాత్రం అప్పు యిచ్చే దాతయేడీ! బట్వాడాకోసం బయల్దేరదా మనుకుంటే మాధవ్‌కు యివ్వని బట్వాడా నాకు మాత్రం యిస్తారని నమ్మకమేముంది? ఆ ఆశ కూడా అడక్కుండానే తీరిపోయింది వెంటనే చిన్న యోచనకిల్గింది నా పెండ్లయిన సంవత్సరం మా అత్తవారు అల్లుడు కానుకగా యిచ్చిన పాతికరూపాయల ఖరీదుగల యారాంవాచీ చేతి నుండి దానిని కుదువగా వుంచితే నాలుగైదు రూపాయలు యిస్తారనే నమ్మకం వుంది మరి పండుగవాడు కూడా సుఖపడుకుదువ క్రిందేనాని మనసులో వెనుగులాట ప్రారంభమైంది అంతకన్నా మార్గమా కన్పించటంలేదు తెంపుతో చేతి వాచీ తీసి జేబులో వేసుకుని బయలుదేరా గురవయ్యా శెట్టిగారింటికి. సంవత్సరాది పండుగకు వ్యయం కూడదుగాని, ఆదాయం క్రమమనే సిద్ధాంతం మీగ ఆయన పొమ్మన్న యివ్వటానికి సిద్ధపడ్డాడు ఆయన పడ్డీ మరతులన్నీ ఏకరువు పెట్టాడు పాత్రసామానులైతే రూపాయికి మూడణాలు వెండి సామానులైతే రెండణాలు బంగారు వస్తువులకు అణా వీటిల్లో దేనికి చెందని ఇనుప సామాను కిరి పావులా యివ్వాలన్నాడు అదీ, వారం పదిరోజులకు మించితే వస్తువు నీది కాదూ - మాడీ ననే మరతుతో అయిదురూపాయలూ తీసుకున్నాను. పోనీ, ప్రయాణం మానదామా అంటే అందరిలాంటి ఆవిడ కాదు మా ఆవిడ. రేపు లేచి వచ్చిందగ్గర నుండి చీదరింపులూ, చిరుబురలూ పెరుగుతుండేమోననే భయం. పల్లెటూరి రకం అక్షరజ్ఞానం అసలే లేనివ్యాం. చెవితే వినేశూక్ష్మబుద్ధి ఆ పరవంతుడావిడకు ప్రసాదించనేలేదు అందుకని తీసుకోకతప్పింది కాదు.

ప్రయాణమై బయల్దేరే అత్తవారి వూరు చేరుకునే సరికి మధ్యాహ్నమయింది, నన్ను చూడగానే మా ఆవిడ ముసి ముసి నవ్వులతో, ఆహ్వానించింది వాస్తవానికి పరువు ప్రతిష్టల్లో మాకు సాటివాళ్లే కనుక నేను ఆలస్యంగా వెళ్లిడంవల్ల, అల్లుడొస్తాడని వేసుకున్న అదనపు ఖర్చుల్లోంచి కొంత మినహాయించారు లా వుంది. నన్ను చూడగానే మళ్ళా ఏదో ఏర్పాట్లలో దిగారు. వుదయం నుండి పడుతున్న రుగ్నోవ్యధ సమసిపోయి, ఆకలి జోరుకాసాగింది చెప్పటానికి సిగ్గయి నా కని కేటాయించిన మంచంపైన శయనించి అంతకన్నా ఆత్మీయులెవరూ లేనందున నా బాధను యితరులెవరూ గమనించకుండా ఓ ప్రక్కకు తిరిగి ఒకవేడి నిట్టూర్పు మంచానికి తెలియజేశాను. ఇంతలో మా బావమరదులు ఆలస్యానికిది యిందన్నట్లు మోటుపరసాలతో కాలక్షేపం మొదలుపెట్టారు. ఈ పరిహాసాలతో మధ్యాహ్నం దాటిపోయింది వారి అలవాటు ప్రకారం నన్ని ఆహ్వానించారు భోజనానికి మా పరువు ల్లాపాలు కాలిస్తూ తైయడిగాడు మా బావమరది గుండె గుభిల్లుమంది వెంటనే తెప్పరిల్లి వాచీ గురించిపోయాను యింటివద్దని సాకు చెప్పాను. భోజనాల వద్దకూర్చోగానే ఏమండీ ఎంతవ్యయాదాపెద్ద పండుగకు దాని కేం పట్టు కొచ్చారూ అని సూటిదీసింది మా ఆవిడ మనం లేవడమేమిటే మనం పీళ్ళింటికి చుట్టాలుగా వచ్చాం వాళ్ళు తేవాలిగాని అనడంతో అందరూ నవ్వుకుని భోజనాలకుక్రమించాం. మాటల్లో మరపించటానికి పెద్దవాడులే మా బావ అని సమర్థించాడు మా బావమరది పలుకరించకపోతే ఏమనుకుంటానో అనేభావం వచ్చేట్టుగా. పోతూ తీసుకుపొయ్యేవాళ్లేగాని, వస్తూ తెస్తారా అల్లుళ్ళు అంటూ ముసిముసి నవ్వుకుంటూ తలుపుచాటునుండే అవతలి కెళ్ళిపోయింది మా అత్తయ్య ఇల్లాలు వుత్సాహకరమైన సంభాషణలతో భోజనాలు ముగిశాయి ఇహ మా ఆవిడ పూలూ బుక్కాయి సవరించుకొని చీర సింగారించుకొని ఏమండీ యివ్వాళ్ళ సినిమాకు తీసుకెళ్ళరూ అంటూ ప్రవేశించింది. ఆ ఆవిడ స్వభావం ఆదరణలోనూ, ఆప్యాయంగా పలకరించటంలోనూ బహు నేర్పరిగా కన్పిస్తుంది కాని కోపమొస్తే మట్టుకు అపర కాళిలా విరుచుకు పడుతుంది ప్రయాణ బడలికతోవున్న నేను సినిమాఅంటే భ్రమ వున్నప్పటికీ వెళ్ళడానికి మనస్కరించు, నేను రానని చెప్పటంతో బయల్దేరినవాళ్లుకూడా ఆగిపోయారు నామూలంగా సినీమాప్రోగ్రాం చెడిపోయిందని రాత్రి పన్నెండు ఘంటులవరకూ మా ఆవిడ సణుగుతూనేవుంది ఎలాగైతేనేం తెల్లవారింది వెంటనే పనిలో ప్రవేశించాల్సిన బాధ్యతల నాపైన వుండటం వల్ల ప్రయాణం సాగించక తప్పని చెప్పాను ఆవిడంత సుముఖంగా కనపించలేదు ప్రయాణంసంగతి మా ఆవిడద్వారా యింట్లో తెలిసింది. ఇంకో గంటకు యిరుగు పొరుగు మా ఆవిడ స్నేహితులందరికీ తెలిసిందేమో అత్మలక్కలంతా వచ్చారు అందులో ఒకావిడ "ఏమోయ్‌రత్నం మొగుడుగారానే వెనకాలే బయల్దేరాలా? యింకో రెండురోజులుండి పోగూడదా" అంది రత్నం అంటే మా ఆవిడపేరు సారత్నం ఇందాకట్నుంచి ఆవిడని సంబోధించటంలో అంతిరర్థం భాగ్యాను పేరున పిల్చే అలవాటు నాకులేదు ఇప్పుడుచెప్పకతప్పింది కాదు మరో పొరుగింటి పడుచు "ఏమోయ్, మీఆయన ఎప్పుడొచ్చినా చెప్పుల్లో కాళ్ళిట్టుకొస్తాడే ఆడపిల్లలకు పుట్టింటి ఆసేగా యింకేముంటుంది నాల్గురోజులు వెళ్లాక వస్తానని చెప్పరాదా" అనినన్నవుద్దేశించి మాట్లాడినట్లే అంది ఇంకో ముదిముత్తయిదువ "ఏం అబ్బాయి ఇంకా పండుగ ఘడియలన్నా వెళ్ళలేదా, అప్పుడే ఏం తొందర రెండు రోజులుండి వెళ్ళకూడే నాకాకా వచ్చాయి" అంటూంటే మా అత్తయ్య అందుకుని అంత "తొందరేం నాకాకా నా యివ్వాళా లేవూ వుండి వెడ్దుగాని అంద అప్పటికీ నేనేం బదులుచెప్పకపోవటంతో ఇంటి పరిసరాల్లాలు, "నువ్వయినా చెప్పరాదంటే మీ యాయనకు రానని. ఏంచేస్తాంలేవిటి కొట్టి తీసుకెళ్తాడా"అని పెద్దగా నే అనడంతో మా ఆవిడ, నాదేముం దమ్మా ఆయనిష్టం అంటుండగానే మా బావమరది రెండురోజులాగి వెళ్లచ్చులే బావా అన్నాడు నేను గట్టిగా వెళ్ళాలని చెప్పటంతో అవిల్లాయినా వుంచమని ప్రాధేయపడి అడిగినట్లుగా మా అత్తయ్య మాటలు వినిపించాయ్ కాదనలేక సరేనని నే బయల్దేరి యింటికొచ్చాను

ఇంటివద్ద కాలు నిలవలేదు మాధవ్‌ని ఎప్పుడు చూదామా అని వేధిస్తూంది మనసు. రోజులు గడిచినప్పటికీ నాకు మాత్రం గాలాలమైనట్లుగా వుంది మా అంతరాత్మలు అలా ఒకరి నొకరు విడనాడని ప్రేమ పాశానికి బద్ధులను చేశాయ్. దేశ ప్రధానులు ఒకరి నొకరు కలుసుకున్నపుడు ప్రేమ పూర్వకంగా గాఢాలింగన మొనర్చుకున్నట్లు మా మనసులు మాత్రం విడదీయరాని జంటగా పెనవేసుకున్నాయి మా స్నేహాన్ని గురించి అసూయచెందిన వాళ్ళూ వున్నారు అలాంటి వాళ్ళెవరైనా వాళ్ళ సహజ స్వభావాన్ని వ్యక్తపరుస్తూ మమ్మల్ను విడదీయాలనే భావంతో ఏదో విధమైన కుట్ర పన్నాదామని తాపత్రయం కలిగినప్పటికీ సామంచాలక ఎతిత మయ్యేవాళ్ళు అటువంటి స్నేహబంధంతో ఒకరి కొకరు అండ దండలుగా వుంటూన్నాం అందువలనే వెంటనే వాణ్ణి చూడాలనిపించింది వాళ్ళ ఇంటికి వెళ్లాను అక్కడి దృశ్యం చూడగానే హృదయం నీరుగారి పోయింది చిలిబులి నవ్వులతో ముద్దు లొలికించే ఆ చిన్నారి ముద్దుపాప పంచదార మైకురచి పండుకుని పలవరిస్తూవుంది ఆ పలుకులు అస్పష్టంగా వున్నై ఓప్రక్క మాధవ్ భార్య మాలతి తలపైన తన పైటచెరగు జారగిలవేసుకుని, కళ్ళతీళ్ళ నొత్తుకుంటూంది. ఆవిడ నా రాకను గమనించనేలేదు లోనికి రెండడుగులు వేశాను. ఆ పసిపాప అతినీరసంగా తుప్పుపట్టి గరగరమన్నట్లు మెల్లగా మావయ్యా, మావయ్యా అని పలవరిస్తూంది. ఆ పసిపాప పరిస్థితి చూడగానే గుండె జల్లుమంది. కనులు చెమ్మగిల్లాయ్. ఏదో పలుకరించబోయాను తడియారిన నాలుకపైనుండి మాట పెకిలిరాలేదు. మాటకోసం వెనుగులాడుతున్న నా వునికి మాలతి గమనించింది కాబోలు. వులిక్కిపడి ఎవరూ అన్నట్లు చూచి నిర్విస్మర్లరాలై భోరున ఏడ్వ నారంభించింది ఆమె వోదార్చటానికైనా నా నోటివెంట మాట వెలువడలేదు "అన్నయ్యా పాప ఏమౌతుందోనని భయంగా వుంది నీ వెళ్ళిన దగ్గర నుండి నిద్రాహారాలు లేవు పండుగ పూట ఆ భగవంతుడు మళ్ళిన్నింత అన్యాయం చేస్తాడనుకోలేదు. నా పాప నాకు దక్కుతుందనుకోనన్నయ్యా నా బంగారు తల్లి నన్నన్యాయం చేయదల్చుకుంది గామాలు ఆయ్యోతల్లీ"అని హృదయం బ్రద్దలయ్యేలా విలపిస్తుంది నవమాసములు మోసి, కని పెంచిన తల్లి పుట్టినప్పటినుండి అల్లారు ముద్దుగా లాలించి ఆ పాప కోర్కెలాలించి పెంచిన మాతృహృదయం. తన బిడ్డలపై వుండే తల్లిప్రేమ ఎలాంటిదో అప్పుడు నాకర్థమయింది

అలా అల్లాడిపోతున్న ఆ స్త్రీమూర్తిని నేను చూడలేకపోయాను చెమ్మగిలిన కండ్లనుండి జలజలా నీళ్ళు రాలాయి. సాధ్యమైతే బాధతో మునిగితేలుతున్న ఆ పాపకోసం, బిడ్డకోసం అల్లలాడే ఆమాతృహృదయ భారాన్ని తగ్గించడంకోసం ఎంతటి కార్యాన్నా చేయటానికి సిద్ధంగా వున్నాను ఇంతలో మాధవ్ వచ్చాడు. రాత్రి నిద్రలేదేమో కనులు కిళలదప్పాయి జుత్తు రేగిపోయి పిచ్చివానిలా తయారైనాడు అతినీరసంవల్ల కాబోలు అడుగులు తడబడుతూ ప్రవేశించాడు అన్యుల నోదార్చటంలో కాకన్నా మాధవ్ ధైర్యంకలవాడు అయినప్పటికీ అప్పటి మాలతి తీరు చూచి పొర్లికస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగుకుంటూ కనులవెంట నీరు కార్చక మానలేదు. అయినా వాణ్ణి మాత్రం హితోపదేశాలతో కొంత కాంతపర్చాను ఇహ జాగు చేయకుండా తక్షణం కర్తవ్యాన్ని గూర్చి హెచ్చరించాను. వాడిలా అన్నాడు: బట్వాడాకోసం కాళ్ళు బలపాలు కట్టేలా తిరిగినా నాకు దక్కుకరం కలగలేదు. "కొత్త దస్త్రాలు పెట్టగానే అప్పెలాగయ్యా యిచ్చేది యీవారం బట్వాడా నీ నిల్వ బాకీ క్రింద సరిపెట్టాం తర్వాతి చూద్దాం లెమ్మన్నాడు పిల్ల పరిస్థితిని చెప్పటానికి కూడా వినుపించుకునేలా లేదు అటూ యిటూ తిరుగుతూ ఏం యింకా యిక్కడే వున్నావే తరువాతి మా దానుని చెప్పాగా, అన్నాడు నోరువిప్పి చెప్పబోయాను యింతలో లేవూ, యివ్వాడు నాకు తీరకలేదని లోనికి జారుకున్నాడు ఇహ నేనింతకన్న చేయ లిగిందేమీ లేదంటూ" కుప్పలా కూలబడ్డాడు మా వూళ్లో గవర్నమెంటు దీతం తీసుకొని హాస్పిటలు నడిపే డాక్టరున్నాడు ఆయనవద్దకు తీసుకెళితే కేసు ఫైల్ చేసుకొని మందులు చీటి వ్రాసి యిచ్చి యీ మందు తీసుకుని యింటికి రమ్మన్నాట్ట పిల్లపైనున్న భ్రమకొద్దీ అదనపు ఖర్చులతో బాగు చేయించడానికి గతిలేక పోయినా గవర్నమెంటు పేర హాస్పటలుంది కదా అని వెళ్తే ఆ డాక్టరు రోగిపేరుతో మందులు ఖర్చు వ్రాసి వాటినే యింటివద్ద అధిక లాభాల కమ్ముకునే అలవాటు పడ్డాడు ముందు నయ్యి, వెనుక గొయ్యిగా తయారైంది మాధవ్ పరిస్థితి నేనీ వారం బట్వాడా తీసుకోలేదు తక్షణం పావురాళ్ళకివ్వడం కుదుర్చుకోలేదు. వెళ్లిరావలసిన డబ్బు లెక్కచూచి యిమ్మన్నాను "నిన్న మొన్న ఏంచేశారోయ్. సెలవు నాడు ఎలా యిచ్చేది రేపురండి పండుగ మామూళ్ళతోపాటు జీతాల బట్వాడా యిస్తా"నన్నాడు ఆయనటు యిటు షచారు చేస్తున్నా విడవకుండా వెన్నంటి మీ మామూళ్ళలా వుంచి జీతంమాత్రం యిప్పించండి అని విషయమంతా చెప్పాను. గుమాస్తాలులేరని వంక పెట్టాడు. "పిల్ల చాలా ప్రమాదంలో వుంది మీరు వాయిదాలుపెడితే ప్రమాదం సంభవిస్తుంది. పండుగకు పిల్చి యివ్వపోగా ప్రాణాపాయ పరిస్థితిలో మా ప్రాణాలతో మీరు చెలగాటా లాడవద్దని" గట్టిగా అడగటంతో గత్యంతరంలేక కండ్లెర్రజేసి నాకు రావలసినడబ్బు మొత్తం యిచ్చి వెంటనే వైకొనబడుచున్నవి ఇట్టి కేసుల విచారణ నిమిత్తం జిల్లా జడ్జిస్థాయికి తగ్గని ఒక వ్యక్తిని ట్రిబ్యునల్‌గా నియమించి యున్నారు. ఈ వ్యక్తి కేసులను తగు విధముగా విచారణ జరిపి, తన అభిప్రాయములను యీ శాఖ కార్యదర్శికి తెలియజేయును. ఈ సారాంశములను కార్యదర్శి చూచిన పిదప, అందుపై తగు ఆజ్ఞలు జారీ చేయుచుండగలవు.

ఈ శాఖ ప్రత్యేకంగా పనిచేయుచుండుటవల్ల, ప్రభుత్వోద్యోగులలో అన్ని తరహాలవారిలోను ఒక విధమైన జంకు ప్రవేశించినది ఎందువల్లనగా నేరము మోపబడితే, ఉద్యోగము మానుకొని ట్రిబ్యునల్ ఎదుట తరచు హాజరగుచుండవలెను. ఇందువల్ల, ఆ వ్యక్తి గౌరవము పాడగుటయు, పలుకుబడి తగ్గుటయు జరుగును. ఇందువల్ల లంచగొండితనము చాలా వరకూ తగ్గినది.

పోతే, చట్టముల విషయంలోనూ, ఉద్యోగ నిబంధనల విషయంలోనూ వాటిని సమన్వయపర్చే సందర్భంలో ఆంధ్రకు, కేరళకు పెద్ద తేడావున్నది అభివృద్ధి కార్యక్రమములవిషయంలో కేరళరాష్ట్రంతో పోటీ చేయగలనని ప్రగల్భాలుచెప్పిన మనముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతముల విషయంలో, యెక్కడ పన్నులు హెచ్చుగానుంటే ఆ మేరకు రెండవ ప్రాంతపు పన్నులను కూడా పెంచు

కేరళలో ప్రభుత్వ యంత్రాంగం సంస్కరణ

అవినీతిని అరికట్టి, సామర్థ్యం పెంచడానికి దోహదంచేసిన మార్పులు

కేరళలో స్వయంగా పర్యటించి వాస్తవపరిస్థితులను గ్రహించి, శ్రీ వరహాలరావుగా రిదివరలో వ్రాసిన వ్యాసాలను "విశాలాంధ్ర" ప్రకటించింది. కేరళ ప్రభుత్వం ఉద్యోగులలో తీసుకు వచ్చిన మార్పును ఈ వ్యాసం తెలియజేస్తూంది.

నూతనంగా ఏర్పడ్డ ఇతరభాషా రాష్ట్రములలో వలెనే కేరళ రాష్ట్రి

వేశాడు. దాంతో పిల్లలకు మందులు కొని వైద్యం చేయించాం. మూడు నాలుగు రోజులు గడిచేసరికి ఆ తీవ్రత తగ్గి ఫరవాలేదన్నంతవరకూ వచ్చింది. ఆ చేబి కళ్లువిప్పి మాట్లాడసాగింది. అప్పుడు ఆ మాతృహృదయం ఆ పరిమితానందంతో ఆ ఆనందాశ్రువులు రాలుస్తూ "నాబిడ్డను నాకు దక్కించావు అన్నయ్యా యీ చేబి నా బిడ్డగాదు నీ బిడ్డలా సేవ చేశావు నీ ఋణాన్నెలా తీర్చుకోగలం" అంటూ, విషాదమలముకున్న ముఖంతండి చిరునవ్వుతో ణికిసలాడుతూ మాట్లాడిందా సోదరి మాలతి అందరి హృదయాలూ తేలికైనాయి అప్పుడు నేను వున్నట్లుండి యింత తీవ్రస్వరం రావడానికి కారణమేమిటని అడిగాను మాధవ్‌ని ఇలా చెప్పుకొచ్చాడు జరిగిన కథంతా.

మా వూళ్ళో, మాధవ్ ఇంటిదగ్గరగా ఓయిల్లాలుంది వడుసుకు పెద్దదే కాని కళ్ళారా జూచిందాన్ని ఓపక్షాన విడువదు. నేను ఆ చేబీ చేతిలో వుంచిన ఆ రెండు రూపాయిలు ఆమె కంటబడినై ఇంకేముంది ఆ పిల్లచేతిలోవున్న రెండు రూపాయిలపై తన హస్తప్రభావాన్ని ప్రయోగించింది, పిల్ల ఏడుస్తూయింటికొచ్చింది చేతిలో రెండు రూపాయిలులేకపోవటంచూచి తల్లికూతుర్ని ఏవని అడిగింతే తిడవు - యింటి సరస యిల్లాలినుచూపించింది. మాలతి వెంటనే ఆమెను పిల్లచేతిలో రెండు రూపాయలు పోయాయి ఏవని అడిగితేనన్ను చూపిస్తుంది, నీ వే మైనా చూశావా అని అడిగిందట ఇంకేముంది కొంపలంటుకున్నాయి ఆవెడో పక్షాన వదిలే మనిషి కాదు "పోరా చాలు చాల్లే నీకు కాగా తిగిపోయింది పండుగ పూట అందులో నూ సంవత్సరాదినాడు నాపైన దొంగతనం కడతావా సంవత్సరం పొడుగునా నా బ్రతుకు బజారుపాలు చేయ్యటానికి చూస్తున్నావా" అని అంటూ సాయంత్రం వరకూ శాపనార్థాలు సాగించిందట. ఆ పోరుపడలే, మాలతి ఆ రోపాన్ని చేబి మీదుగా విసిరి నాలుగు బాదిందట. చేబి కెవ్వున కేకపెట్టి మంచం పట్టింది, యిదీ జరిగిందని చెప్పాడు. నోరులేని పసిపాపలపైన చేయి చేసుకున్నందుకు ఫలితం బాగా అర్థమైందిఅన్నాడు మాధవ్ ఆవేశం పట్టలేక "అన్నయ్యా పుణ్యమాంటూ నా బిడ్డ నాకు దక్కింది అంది" మాలతి ఏలాగోలా చేబి కళ్లుతెరిచి చూచింది అంతేచాలని యింటికెళ్లిపోయాను అనుకున్నాడు వుదయాన్నే మాధవ్ నావద్దకొచ్చి రమ్మని వాళ్లింటికి పిల్చుకెళ్ళాడు చేబీ ఆరోగ్యంగా ఆడుకుంటూ నే వుంది. మాలతి ప్లేట్లలో వేయించిన శెనగపప్పుతెచ్చి తినమని యిచ్చింది ప్రొద్దున్నే కనగపప్పేటమ్మాయ్ అన్నాను పండుగ రోజు తెచ్చిన పప్పు పూర్లాలు వండలేదు వుడికించిన పప్పు అరబెట్టాను. వాటిని యివ్వాళ నాలా చేశానని చెప్పింది అయితే పండుగనాడు పూర్లాలు పూర్తిగాలేదన్న మాట అన్నాను అయితే యీ అవస్థ రెండుళ్ళాచ్చేవి అన్నాడు మాధవ్ కాపోవటంవల్ల మంచి అనుభవమే అయిందంది మాలతి. మా మాధవ్ నేనూ నవ్వుకుంటూ పనిలోకెళ్ళాం.

ముఖ్యంగా తిరువాన్‌కూరు, కొచ్చిన్, మలబారు ప్రాంతములలోని శాసనములను సమన్వయపర్చి క్రోడీకరించవలసి వచ్చినది అట్లే ఈ మూడు ప్రాంతములకు చెందిన ఉద్యోగస్తులయొక్క ఉద్యోగ నిబంధనలనుగూడ సమన్వయపర్చి సంస్కరింపవలసి వచ్చినది ఈ పనిని ప్రస్తుత కేరళ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ప్రారంభించినది.

ప్రజాసమస్యలను సక్రమంగాను, వేగంగాను పరిష్కరించి ప్రజాదరణను పొందవలెనంటే సమర్థమైన, నిజాయితీయైన ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం ముఖ్యావసరం. దీనిని గుర్తించిన కేరళ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిపాలనా విధానమును సమర్థంగాను, చురుకుగాను సాగించుటకు తగు సంస్కరణలను తయారు చేయుటకు ఒక ఉన్నత స్థాయి సంఘమును (అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు కమిటీని) నియమించినది. ఈ కమిటీ 1957 ఆగస్టు 15 నుంచీ తీవ్రంగా కృషి చేయుచున్నది. బహుశా వచ్చే జూలై నెలాఖరులోగా యీ కమిటీ నివేదిక ప్రకటింపబడగలదు అనుభవజ్ఞులైన రాష్ట్రేతరులనుగూడ యీ కమిటీలో సభ్యులుగా వేసుకొనుట గమనింపతగ్గ విషయం.

ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం పట్ల విశ్వాసము, క్రమశిక్షణ, తప్పు చేస్తే ప్రభుత్వం శిక్షించగలదనే భయముకూడా అవసరమే ఇవి లోపించుటవల్లనే అనేక రాష్ట్రములలో నేడు మిక్కిలి అసంతృప్తికర పరిస్థితులు గానవచ్చుచున్నవి అందువల్ల, యీపరిస్థితి నెదుర్కొనుటకు కేరళ ప్రభుత్వం, ప్రత్యేకంగా లంచగొండితనమును రూపుమాపుటకు ఒక శాఖను యేర్పాటుచేసి, ఆశాఖకు ప్రత్యేకం ఒక కార్యదర్శిని నియమించింది. ఈశాఖ నోటీసులోనికి తీసుకొని రాబడిన ప్రతీ విషయమైకూడా తగువర్యలు తున్నారు. ఉద్యోగుల జీతములు యేప్రాంతంలో తక్కువగానుంటే ఆమేరకు మిగతా ప్రాంతాలవారి జీతాలను తగ్గించమంటున్నారు.

కేరళరాష్ట్రంలో యిట్టి జరుగుటలేదు. కారు, యే ప్రాంతములలో తక్కువ పన్నులుంటే ఆమేరకు మిగతా ప్రాంతాలలో కూడా పన్నులను తగ్గించివేసిరి. ఉద్యోగుల జీతములుయేప్రాంతంలో హెచ్చుగానుంటే ఆ మేరకు మిగతా ప్రాంతములవారికికూడా జీతములు పెంచబడినవి.

ఆంధ్ర, కేరళరాష్ట్రములలో ఈ పరస్పర విరుద్ధ వైఖరుల ఆచరణలోగాన వచ్చుచున్నవి. అవి చిన్న విషయములు గానివ్వండి, లేక పెద్ద విషయములే గానివ్వండి. ఒక సమస్యను పరిష్కరించే సందర్భంలో యీ రెండు ప్రభుత్వములు అవలంబిస్తున్న దృక్పథములు, ఆచరణా మార్గములు గమనించే యెడల, యే ప్రభుత్వము నిజంగా ప్రజాశ్రేయస్సును గోరుచున్నదో, యేది నిజమైన అభివృద్ధికర ప్రభుత్వమో ప్రజలే గ్రహించగలరు.

ఇదిగాక కేరళ ప్రభుత్వం అనేక శాఖలలో అనధికార సంఘములను నియమించియున్నది. ఈ అనధికార